




quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక








మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 110 | మంగళవారం | 13-01-2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 110 | Tuesday | 13-01-2026 | Price: ₹3/- | Pages: 8




## అట్టహాసంగా ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్

**గాలిపటాలు ఎగురవేసిన ప్రధాని మోదీ, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్**

**అహ్మదాబాద్, జనవరి12:**
అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీ తీరం వేదికగా ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్–2026 అట్టహాసంగా కొనసాగింది. భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిచ్ మెర్జ్ కలిసి గాలిపటం ఎగరేశారు. ప్రత్యేకంగా భగవాన్ హనుమంతుడి చిత్రంతో రూపొందించిన

మిగతా 2లో



# జిల్లాల పునర్విభజన చేస్తాం

## త్వరలో విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్

**కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తాం**

**గత ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాల విభజన**

**రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన కొత్త జిల్లాలు**

**వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం**

**టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
జిల్లాల పునర్విభజనకు త్వరలోనే రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేస్తామని, కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు

మిగతా 2లో



## క్విక్ టుడే క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడిపల్లి పీఎస్ లో ఆవిష్కరించిన సీఐ గోవిందరెడ్డి**



**పీర్జాదిగూడ, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను మేడిపల్లి పీఎస్‌లో సీఐ గోవర్ధన్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక చైతన్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని పిలుపునిచ్చారు. మీడియా రంగంలో అనేక మార్పులు వచ్చాయని, అయినా జర్నలిస్టులు బాధ్యతాయుతంగా మెలగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. వాస్తవాలను వెలికితీస్తూ ప్రజల మన్ననలు పొందుతూ క్విక్‌టుడే దినపత్రిక దూసుకెళ్తోందని అన్నారు. అంతకుముందు క్విక్ టుడే ఎడిటర్ జిల్లాల బుచ్చిరెడ్డి సీఐ గోవర్ధన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్, మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (హెచ్–143) అధ్యక్షులు గొడిశాల సోమయ్యగౌడ్, సంఘం సభ్యులు నవీన్‌కుమార్, గొట్టిముక్కల కిశోర్, గౌడ సంఘం సభ్యులు వేముల శ్రీనివాస్‌గౌడ్, రిపోర్టర్ ఉదయ్ తదితరులు ఉన్నారు.




## దివ్యాంగులకు సహకారం

**ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం**

**తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత**

**'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్**

2



## పీఎస్‌ఎల్‌వీ-సీ62 విఫలం

**తొలి మూడు దశలు విజయవంతం**

**నాలుగో దశలో సాంకేతిక లోపం**

**గ్రౌండ్ స్టేషన్‌తో తెగిపోయిన లైట్ కమ్యూనికేషన్**

**శ్రీహరికోట, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
తొలి మూడు దశలు విజయవంతంగా పూర్తిచేసుకున్న పీఎస్‌ఎల్‌వీ–సీ62 రాకెట్‌లో నాలుగో దశలో సాంకేతిక లోపం తలెత్తింది. మూడు

మిగతా 2లో

## ఉద్యోగుల డీఏ 3.64 శాతం పెంపు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి

మిగతా 2లో

## చలానా పడగానే.. ఖాతాలో పైసలు కట్



**బ్యాంక్‌తో అనుసంధానించాలని సీఎం సూచన**

**అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి**

2




## అబద్ధపు హామీలతో రెండేళ్ల పాలన

**ఎరువులు ఇవ్వలేని వాడు. ఏం ఉద్ధరిస్తాడు**

**గెలిచిన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమ్మేళనం**

**మహబూబ్‌నగర్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని

మిగతా 2లో



## మరోసారి పాక్ కవ్వింపు

**భారత్ సరిహద్దుల్లో ఐదు డ్రోన్లను గుర్తించిన ఆర్మీ**

**సమర్థంగా తిప్పికొట్టిన భారత బలగాలు**

**శ్రీనగర్, జనవరి12:**
భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న పాకిస్తాన్ మరోసారి కవ్వింపులకు దిగింది. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి రాజౌరీ జిల్లా నౌషెరా సెక్టార్‌లో ఆదివారం

మిగతా 2లో

## మధ్యవర్తిత్వం ద్వారా మీరే పరిష్కరించుకోండి

**పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టు విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**న్యూఢిల్లీ, జనవరి12:**
పోలవరం ` నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్

మిగతా 2లో



## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహం

**పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్**


**అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం**

**మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ**

**హైదరాబాద్, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని

మిగతా 2లో

## పథకాల నిధులు ఖర్చు చేయండి



**ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం**

**ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న**

**నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం**

**అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు**

**అమరావతి, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**
కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో

మిగతా 2లో

## మాజీ సీఎం రోశయ్య సతీమణి కన్నుమూత

**సంతాపం తెలిపిన పలువురు ప్రముఖులు**



**హైదరాబాద్, జనవరి12:**
దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి

మిగతా 2లో

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 13 జనవరి 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..



## అట్టహాసంగా ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్

గాలిపటం ఆకాశంలోకి ఎగరడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. భారతీయ సంప్రదాయం, సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ప్రతి ఏడాది నిర్వహించే అంతర్జాతీయ గాలిపటాల పండుగకు ఈసారి అంతర్జాతీయ ప్రాధాన్యం మరింత పెరిగింది. జర్మన్ ఛాన్సలర్ ఆహ్వానాన్ని స్వీకరించి ఈ కార్యక్రమానికి హాజరవడం ద్వారా భారత్–జర్మనీ మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేసినట్టయింది. ప్రధాని మోదీ, ఛాన్సలర్ మెర్జ్ ఇద్దరూ కలిసి హనుమంతుడి ప్రతీకతో ఉన్న గాలిపటాన్ని ఎగరేసి, "సంస్కృతి, సంప్రదాయాలు దేశాల మధ్య స్నేహానికి వంతెనలు" అన్న సందేశాన్ని స్పష్టంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, గాలిపటాల పండుగ కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది భారతదేశంలోని ఐక్యత, ఆనందం, ఆశలను ప్రతిబింబించే వేడుక అని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు, పర్యాటకులు ఈ వేడుకలో పాల్గొనడం భారత్ యొక్క సాఫ్ట్ పవర్‌ను ప్రతిఫలిస్తోందని పేర్కొన్నారు. హనుమంతుడి గాలిపటం శక్తి, ధైర్యం, భక్తికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు.

## మధ్యవర్తిత్వం ద్వారా మీరే పరిష్కరించుకోండి

ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడిరది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ.

## మరోసారి పాక్ కవ్వింపు


రాత్రి అనుమానాస్పదంగా ఐదు డ్రోన్లు సంచరిస్తున్నట్టు భారత సైన్యం గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తినష్టం కానీ, ప్రాణనష్టం కానీ జరగలేదు. భారత సైనిక వర్గాల సమచారం ప్రకారం, పాకిస్థాన్ ఆర్మీకి చెందిన కొన్ని డ్రోన్లు ముఖ్యంగా నౌషెరా`రాజౌరీ సెక్టార్‌లో సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే సైనిక విభాగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మీడియం, లైట్ మిషన్‌గన్‌లతో కాల్పులు జరిపాయి. పాక్ డ్రోన్ కదలికలతో ఎల్‌ఓసీ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భద్రత, నిఘాను మరింత కట్టుదిట్టం చేశామని, భారత బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని సెక్యూరిటీ అధికారులు చెప్పారు. గత ఏడాది మే 7న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పలు పాక్ డ్రోన్లను కూల్చేసింది. అప్పటి నుంచి డ్రోన్ల సంచారం తగ్గింది. అయితే తిరిగి డ్రోన్ల కదలికలు కనిపించడంతో ఉగ్రవాద గ్రూపులకు మద్దతుగా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు జారవిడిచేందుకు డ్రోన్లను ఉపయోగించినట్టుగా అనుమానిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.

## పథకాల నిధులు ఖర్చు చేయండి

సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢల్లీి వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ఫైనాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢల్లీివెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు.

# జిల్లాల పునర్విభజన చేస్తాం

సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడిరచారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి




విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉ[illegible]ం సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండిరగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.




## దివ్యాంగులకు సహకారం

**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడిరచారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

## మాజీ సీఎం రోశయ్య సతీమణి కన్నుమూత

శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్దాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది.శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు. రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ.. శివలక్ష్మి తెర వెనకే ఉంటూ కుటుంబాన్ని చక్కదిద్దే వారని బంధుమిత్రులు చెబుతున్నారు.

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహం

కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢల్లీి దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పుకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడిరచారు.

## అబద్ధపు హామీలతో రెండేళ్ల పాలన



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. ' కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు.

## చలానా పడగానే.. ఖాతాలో పైసలు కట్

**బ్యాంక్‌తో అనుసంధానించాలని సీఎం సూచన**

**అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండిరగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల డీఏ 3.64 శాతం పెంపు

వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింపచేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## పీఎస్ఎల్‌వీ-సీ62 విఫలం

దశలు పూర్తయ్యాక నాలుగో దశ ప్రారంభంలోనే శాటిలైట్ కమ్యూనికేషన్ తెగిపోయింది, సాంకేతిక లోపం తలెత్తినట్లు ఇస్రో చైర్మన్ నారాయణన్ వెల్లడించారు. ఎక్కడ సమస్య తలెత్తిందో కారణాలపై సమీక్షిస్తున్నట్లు తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026లో తన మొదటి ప్రయోగం సోమవారం ఉదయం 10:17 గంటలకు చేపట్టింది. ఏపీలోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి లాంచ్ ప్యాడ్–1 నుండి పీఎస్ఎల్‌వీ సీ62 రాకెట్‌ను ఇస్రో ప్రయోగించింది. పీఎస్ఎల్‌వీ–సీ62 రాకెట్‌లో ప్రధాన పేలోడ్‌గా భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్–ఎన్1ని నింగిలోకి పంపారు. భారతదేశం ఇతర అంతర్జాతీయ భాగస్వాముల నుండి మొత్తం 15 ఉపగ్రహాలను కూడా ప్రయోగించింది. ఇది పీఎస్ఎల్‌వీ 64వ శాటిలైట్ వెహికల్. పీఎస్ఎల్‌వీ–డీఎల్ వేరియంట్‌ను ఉపయోగిస్తుంది. పేలోడ్‌ను 505 కిమీ సూర్య–సింక్రోనస్ కక్ష్యలో ఉంచడం ప్రయోగం లక్ష్యం. పీఎస్ఎల్‌వీ సీ62 ప్రయోగంపై ఉత్కంఠ నెలకొంది. మొదటి మూడు దశలు విజయవంతంగా పూర్తి చేసుకున్న రాకెట్ నాలుగో దశ ప్రారంభంలో శాటిలైట్ సంబంధాలు తెగిపోయాయని ఇస్రో చైర్మన్ నారాయణన్ ప్రకటించారు. సాంకేతిక అంశాలు దర్యాప్తు చేసి వివరాలు అందిస్తామని ఇస్రో ప్రకటన చేసింది. అధికారిక ఎక్స్ ఖాతాలోనూ ఈ విషయంపై పోస్ట్ చేసింది.

RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే QUICK TODAY
మంగళవారం 13 జనవరి 2026
quicktodaynews.com


## నార్కట్ పల్లి ఎస్ ఐ. పందిరి విష్ణును సన్మానించిన సర్పంచ్

### మచ్చ జయసుధ( ముత్యాలు)



**నార్కట్పల్లి, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**
నార్కట్ పల్లి నూతన ఎస్సైగా వచ్చిన పందిరి విష్ణును మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ( ముత్యాలు) ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, కోటేష్ పాల్గొన్నారు.

## శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు





**పాలకుర్తి జనవరి 12 (క్విక్ టు డే న్యూస్):**
ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీస్ ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత బుర్ర కుమార్ గౌడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ బుర్ర అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, పేద మహిళలకు పొగరహిత వంట సౌకర్యం కల్పించడమే ప్రధానమంత్రి ఉజ్వల యోజన లక్ష్యమని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబ ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీస్ సిబ్బంది పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు





**పాలకుర్తి జనవరి 12(క్విక్ టు డే న్యూస్):**
భారతదేశ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ -- వరంగల్ (తెలంగాణ) సహకారంతో పాలకుర్తి మండల కేంద్రంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద గారి ఆశయాలను యువతలో విస్తృతంగా ప్రచారం చేయడం, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు, యువజన ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు దిశానిర్దేశకంగా నిలుస్తాయని వక్తలు పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్, సబ్ ఇన్స్పెక్టర్ పవన్, ఎం.ఈ.ఓ నర్సయ్య, గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న, ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, యువ చైతన్య యూత్ సభ్యులు, గ్రామ యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనగామ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

### జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నందు స్వామి వివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం జనగామ జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పండుగ హరీష్ ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు ఆత్మవిశ్వాసం, దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను బోధించిన మహానుభావుడు అని కొనియాడారు.లేచి నిలబడండి, లక్ష్యాన్ని చేరేవరకు ఆగకండి అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. యువత విద్య, కృషి, నైతిక విలువలతో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువత తమ హక్కుల కోసం చైతన్యవంతులుగా ఉండి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోబీసీ జేఏసీ నాయకులు మంగంపల్లి రాజు, బీసీ జేఏసీ యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు నిమ్మల కుమారస్వామి యాదవ్, టిఆర్పి జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి, చంద్రశేఖర్, ప్రమోద్, చిక్కుడు నాగేష్, దాసరి అశోక్,దాసరి క్రాంతి, మంద అశోక్, చాడా నరేష్తదితరులు పాల్గొన్నారు.చివరగా యువత స్వామి వివేకానంద ఆలోచనలను జీవితంలో అమలు చేస్తూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు ఆకాంక్షించారు.




## జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

### అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు పుట్టినరోజు సందర్భంగా

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు పుట్టినరోజు సందర్భంగా స్థానిక జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ మాట్లాడుతూ ఈరోజు అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ రాజ్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద మహా అన్న సమర్పణ నిర్వహించడం జరిగింది జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరంతరం ప్రజల్లో చైతన్యం చేస్తూ ఆకలితో అలమటిస్తున్న రోడ్ జీవిస్తున్న నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు అన్నదాన కార్యక్రమాలతో ఆకలి తీర్చడంలో లో చైతన్యం తీసుకు రావడం జరిగింది వంగ భీమ్ రాజు జీవితంలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి, బింగి నరసింహులు,ఎండి అఫ్రోజు, ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు




## పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్!

**పాలకుర్తి జనవరి 12(క్విక్ టు డే న్యూస్):**
గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ -- రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉత్సాహంగా జరిగింది.ఈ టార్చ్ ర్యాలీని ఎంపిడిఓ వేదవతి, సర్పంచ్ విజయ నాగన్న, సీఐ జానకిరామ్, ఎస్ఐ పవన్ కుమార్, ఎంఈఓ పోతుగంటి నరసయ్య లు ఘనంగా ప్రారంభించారు. పల్లెల వీధుల్లో జ్వలించిన టార్చ్ గ్రామీణ యువతలో కొత్త ఆశలు, కొత్త కలలను రగిలించింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ ఉన్నదని, ఆ ప్రతిభకు సరైన వేదిక కల్పించడమే సీఎం కప్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పల్లెల నుంచే రాష్ట్ర, జాతీయ స్థాయి మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి క్రీడాకారులు ఎదగాలన్నదే సీఎం కప్ ఆత్మసారమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో ప్రతి గ్రామం నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ పోటీలను రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీడీ సోంమల్లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, యువత, నాయకులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.




## ముగ్గుల మురిపెం సంక్రాంతి సంబరం

### ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు' తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు

### సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు

### విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి

### వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదాబిబిప్రత్యేక నగదు పురస్కారం

పాలేరు జనవరి 12క్విక్ టుడే న్యూస్

పాలేరు :..తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మిప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు.మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించండి.....ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.





RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే EDITORIAL QUICK TODAY

quicktodaynews.com

ఎడిటోరియల్

మంగళవారం 13 జనవరి 2026



# సంపాదకీయం

## జల రాజకీయాలకు మూల్యం తప్పదు!

నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెంట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్లు కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి. నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్దం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర విరీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ విరీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత విరీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత విరీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ విరీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ విరీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సవిరీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరవిరీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.అయితే ఈ లింక్ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

# వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు

**పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు**

**గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ**

**జీ రామ్ జీ పథకంపై దుష్ప్రఅబశ్రీశ్రీచారం తగదు**

**పాక్, బంగ్లాలో హిందూ మహిళలను ప్రధానిని చేయమంటారా**

**ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్**



**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

వీబీ జీ రామ్‌జీ ఉపాధి హావిరీ పథకం విరీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హావిరీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హావిరీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హావిరీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హావిరీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడిరచారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హావిరీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హావిరీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు విరీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

# సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

**పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**


సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, విరీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.



## ఏటా నారావరిపల్లెలోనే సంక్రాంతి సంబరాలు

**సొంతూరుకు చేరుకున్న చంద్రబాబు**

**నందమూరి కుటుంబ సభ్యులు కూడా రాక**



**కుప్పం, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆయన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. రాజధాని అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఆయన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జిల్లా ఉన్నతాధికారులతోపాటు స్థానిక నేతలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇక ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ రోజు ఉదయమే సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ఈ గ్రామానికి చేరుకున్నారు. అలాగే నందమూరి బాలకృష్ణ ఫ్యామిలీ సైతం ఇప్పటికే నారావారిపల్లికి విచ్చేసింది. నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ చిన్న అల్లుడు, విశాఖ ఎంపీ ఎం.భరత్ సైతం నారావారిపల్లికు చేరుకున్నారు. నారా, నందమూరి ఫ్యామిలీలు చేరుకోవడంతో.. సీఎం స్వగ్రామానికి కొత్త శోభ వచ్చింది. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆయన స్వగ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగను నారా, నందమూరి ఫ్యామిలీలు ఈ నారావారిపల్లిలో జరుపుకోవడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ పండగ సందర్భంగా గ్రామ దేవత నాగాలమ్మను ఈ ఇరు కుటుంబాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అలాగే తల్లిదండ్రుల సమాధులను సైతం చంద్రబాబు సందర్శించుకొని వారికి ఘన నివాళు లు అర్పిస్తుంటారు.

## విదేశీ ఉద్యోగాల పేరుతో యువతకు గాలం

**సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి**

**అప్రమత్తంగా ఉండాలని సిఐడి హెచ్చరికలు**

**అమరావతి, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

విదేశీ ఉద్యోగ ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రిక్రూట్‌మెంట్ ఏజెంట్లను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సిఐడి పేర్కొంది. మంగళగిరి సిఐడి ప్రధాన కార్యాలయంలో సిఐడి ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా సోమవారం విరీడియాతో మాట్లాడారు. విదేశాల్లో ఉద్యోగాలతోపాటు భారీ వేతనాలు ఇప్పిస్తామంటూ కొందరు సైబర్ నేరస్తులు యువతను మోసం చేస్తున్నారన్నారు. మయన్మార్, మలేషియా, బ్యాంకాక్, థయిలాండ్ వంటి దేశాలకు ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లి హింసిస్తున్నారన్నారు. ముఠాలన్నీ ఆర్గనైజ్డ్ క్రైమ్‌ను సిండికేట్‌గా నడుపుతున్నారన్నారు. కేంద్ర విదేశాంగశాఖ సమన్వయంతో 22 మంది బాధితులను రెస్క్యూ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొందరు ఏజెంట్లుగా మారి సైబర్ నేరగాళ్లకు వీళ్లని అప్పగిస్తున్నారని, విదేశాల్లో ఉద్యోగాల పేరుతో తీసుకెళ్లిన వారిని డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కోసం ఉపయోగిస్తున్నారన్నారు. మూడు దేశాల నుంచి మన దేశస్తులు 1,586 మందిని తీసుకురాగా, అందులో మన రాష్ట్రానికి చెందిన వారు 122 మంది ఉన్నారని తెలిపారు. ఎవరైనా బాధితులుంటే నిర్భయంగా పోలీసులకు, లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలకు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. తమకు విమాన టిక్కెట్లు, వసతి కల్పిస్తామని చెప్పి నిర్మానుష్య ప్రాంతాల్లోకి తీసుకెళ్లి బంధించారని, జీతాలు కూడా ఇవ్వకుండా చిత్ర హింసలకు గురిచేశారని వాపోయారు.

## సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్

**అనూహ్యంగా మద్యం ధరలు పెంపు**

అమరావతి, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):

కొత్త ఏడాది ప్రారంభమైన కొన్ని రోజులకే.. అది కూడా సంక్రాంతి పండగకు కొన్ని గంటల ముందు మందుబాబులకు ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. కొన్ని రకాల మద్యం బాటిల్స్‌పై రూ.10ల ధర పెంచింది. అన్ని సైజుల బాటిళ్లపై రూ.10 పెంచింది. అయితే కొన్ని బాటిళ్లను మాత్రం అందులో నుంచి మినహాయించింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 ఇండియన్ మేడ్ ఫారన్ లిక్కర్, బీర్, వైన్, ఆర్‌టీడీలకు ఈ పెంపు వర్తించదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే బార్లపై విధిస్తున్న అదనపు ఏఆర్ఈటీ తొలగింపును అంగీకరిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. బార్లు-షాపుల మధ్య ధరల సమానత్వమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచింది. రిటైలర్ మార్జిన్ సుమారు 1శాతం పెంచుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది. ఇక ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్, బీర్, వైన్ షాప్‌లకు మార్జిన్‌ను పెంచింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ విరీనా ఉత్తర్వులు జారీ చేశారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

మంగళవారం 13 జనవరి 2026 quicktodaynews.com


## కార్తీక్ డెంటల్ క్లినిక్‌ని సందర్శించిన

# ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ పట్టణ కేంద్రంలో నూతనంగా డా అంబటి కార్తీక్ రాజు నూతన భవనంలోని తమ డెంటల్ క్లినిక్ ను మార్చడంతో ఈరోజు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించారు ఈ నేపథ్యంలో వారికి పులా బొకే ఇచ్చి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎంపి చామల మాట్లాడుతు హైదరాబాద్ తరహాలో అత్యాధునిక పరికరాలతో మంచి సేవలు జనగామ ప్రజలకు అందించాలని డా అంబాటి కార్తీక్ రాజును వారు కోరారు ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ దన్వంతి టిపిసిసి మెంబెర్ డా లక్ష్మినారాయణ నాయక్ కాంగ్రెస్ నాయకులు నాగపూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం వెంటనే చేనేత కార్మికులకు

# రుణమాఫీ అమలు చేసి ఆదుకోవాలి



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

చేనేత కార్మికులకు రుణమాఫీ కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రభుత్వం చెప్తుంది కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇప్పటివరకు రుణమాఫీ మాత్రం జరగలేదు దీనికి ప్రభుత్వం అధికారులు కార్మికులకు చేనేత కార్మికులకు తెలియజేయాల్సిందిగా కోరుచున్నాము కానీ నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరం నేతన్న భరోసా ప్రకటించి ఇప్పటివరకు నిధులు చేనేత కార్మికులకు అందలేదు చేనేత కార్మికులకు రుణమాఫీ చేసి కార్మికులను ఆదుకోవాలి చేనేత కార్మికులు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తక్షణం తగు చర్యలు చేపట్టాలి రుణమాఫీ నిధులను వెంటనే విడుదల బ్యాంకులకు పంపించాలి చేనేత వర్గాలకు భరోసా కల్పించాలి చేనేత కార్మికులకు యారన్ ధర పెరిగి గిట్టుబాటు ధర లేక ఉపాధి దొరకక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు నేత కార్మికులు చేనేత వృత్తిపై జీవనం కొనసాగిస్తున్నారు బిర్రు. ఇస్తారి శ్రీ పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ప్రభుత్వాన్ని చేతులు జోడించి చేనేత కార్మికుల తరఫునుంచి ప్రార్థిస్తున్నాను

## జిపిఓ షేక్ అజీజ్ మాతృమూర్తి

## షేక్ పుతీలి బి పార్థివ దేహానికి నివాళులర్పించిన

### గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్



**పాలేరు జనవరి 12 క్విక్ టుడే న్యూస్**

పాలేరు :..రెవెన్యూ జిపిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ షేక్ గౌస్ అజిజ్ మాతృమూర్తి అయిన ఐనటువంటి షేక్ పుతిలి భీ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో తుది శ్వాస విడిచారు మృతి వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ గూడూరు ఉపేందర్ వార్డు సభ్యులు నల్లగట్టు శ్రీనివాస్, కుదరల మధు ధర్మపురి నాగరాజు కొత్తపల్లి రవి ధర్మపురి భవాని గుండా ఆంజనేయులు ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ షేక్ పుతిలి బి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలేసి నివాళులర్పించారు వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు కలుగచేస్తూ మన కాకరవాయి నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున నివాళులు అర్పించడం జరిగినది

## మేడిపల్లి కోర్టులో ఘనంగా

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**మేడిపల్లి, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

మేడిపల్లి కోర్టు ప్రాంగణంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నరేష్ కుమార్ నర్సింగోజు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశపు గొప్ప సంస్కృతి,ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహనీయుడు అని కొనియాడారు. యువతకు స్వాభిమానాన్ని, జాతీయతను నూరిపోసిన మహోన్నత నాయకుడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, రంగారెడ్డి జిల్లా కోర్టు మాజీ అధ్యక్షులు మట్టపల్లి శ్రీనివాస్,లంబ సత్యనారాయణ,నెల్లికొండ అనిరుద్,వెంకటరాములు, ఆలె నరేంద్ర ,శ్రీకాంతుడు ,చింతల కృష్ణ గారితో పాటు పలువురు ప్రముఖ న్యాయవాదులు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద ఆలోచనలు నేటి సమాజానికి దిశానిర్దేశకాలు అని, ముఖ్యంగా యువత ఆయన సందేశాలను ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని వక్తలు పేర్కొన్నారు.



## జాబ్ క్యాలెండర్ విడుదల

# చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఉడుత రవీందర్

### డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ నరేందర్.

**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

చిల్పూర్ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో నిరుద్యోగ భృతి రాజీవ్ యువ వికాస్ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉడుత రవీందర్ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడనరేందర్ విమర్శించారు. ఈ రోజు చిల్పూర్ మండలం కృష్ణజిగూడెం గ్రామ సమావేశంలో ముఖ్యఅతిథిగా రవీందర్ బోడనరేందర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ ఆధారంగా దశలవారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నిరుద్యోగ యువత అర్హులైన వారికి రాజీవ్ యువ వికాస్ పథకం కింద ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి నేటి వరకు ఎంపిక చేయడంలో ఎందుకు ఆలస్యమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. యువతకు రాజకీయ పార్టీలు ప్రచారాలకు ఓటు బ్యాంకింగ్ కు ఉపయోగించుకుంటున్నారు తప్ప ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని



ఆయన అన్నారు. ఇప్పటికైనా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించి దశలవారీగా ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం గ్రామ నూతన కమిటీ ని ఏనుకోవడం జరిగింది అధ్యక్షులు కార్యదర్శిగా సంగి గణేష్ రొయ్యల సురేందర్ ఉపాధ్యక్షులు గా గద్ద ప్రశాంత్ పోలు వెంకటేష్ సాదం రాజేష్ సహాయ కార్యదర్శి గా ఉడుత హరీష్ సాదం రామరాజు ఊరడి రాజశేఖర్ 22మంది కమిటీ సభ్యులు తో కమిటీ ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షా కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల మారష్కారం కోసం యువత ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఊరడి సందీప్ ఊరడి దశమంత్ కాసాని పవన్ జగిలాపురం అరవింది తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై

# పోరాటాలకు ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి- కెవిపిఎస్

**నిడమనూరు, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రాయితీలను ఇస్తూ ప్రజల నోటికాడి కూడును కాళ్లదన్నుతుందని కేవీపీస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్ లు, వి బి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లుల రద్దు చేయాలని డిమాండ్ తో దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ప్రచార జాతాను నిడమానూరు మండల కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురవయ్య, రైతు మండల కార్యదర్శి సంఘం నల్లబోతు సోమయ్య లతో కలిసి ప్రారంభించి అనంతరం



వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం క్రమంగా తమ బాధ్యత నుంచి తప్పుకొని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించి ప్రజలను ఇబ్బందులకు గురించే ప్రయత్నం చేస్తుందని వారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలుచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసే కుట్ర లో భాగంగానే నూతన వి బి జి రాంజీ చట్టం అని, గ్రామీణ పేదలందరికీ ఉపాధి హామీ కల్పిస్తూ, కనీస వేతనం చట్టాలను అమలుపరిచి, కార్మికులకు రక్షణగా ఉన్నటువంటి చట్టాలను, పేదలకు రైతులకు ఉపయోగపడేటటువంటి ప్రజలు పోరాడు సాధించుకున్నటువంటి వాటిని గత ప్రభుత్వాలు ఆచరిస్తున్నటువంటి వాటిని నిర్దాక్షిణ్యంగా మోడీ ప్రభుత్వం వాటిని రద్దుచేసి కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి దేశ ప్రజల భవిష్యత్తును తాకట్టుపెడుతుందని ఇటువంటి విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఉన్నటువంటి చట్టాలను గతం కంటే మెరుగ్గా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా, చేయాల్సింది పోయి, ప్రజల హక్కులను చట్టాలను రద్దుచేసి నిరంకుశ పరిపాలన కొనసాగిస్తున్న మోడీకి ప్రజలందరూ తగిన బుద్ధి చెప్పి పాత చట్టాలను కొనసాగిస్తూ, నూతన చట్టాలను రద్దు కొరకు జరిగే పోరాటాలను ప్రజలందరూ భాగస్వామి కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింటఱ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, ుఎటఱ జిల్లా నాయకులు మల్లికాంటి చంద్రశేఖర్,ఞఱబ మండల నాయకులు వింజమూరి శివ, ుఎటఱ మండల అధ్యక్షులు వేంపటి మహేష్,బొడ్డు లింగయ్య, నడ్డి నాగరాజు, లెంకలపల్లి పరిపూర్ణచారి,ఞఱబ నాయకులు గుత్తా శ్రీనివాస్ రెడ్డి,కోమాండ్ల ఆంజనేయులు, వెంకటమ్మ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# వివేకానందుని బోధనలు స్ఫూర్తిదాయకం

**నల్గొండ జనవరి 12 (క్విక్ టుడే న్యూస్)**

వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ యువ జన దినోత్సవం స్వామి వివేకానంద 164 వ జయంతిని పురస్కరించు కొని సోమవారం ఆయన అదనపు ఎస్ పి రమేష్ తో కలిసి నల్గొండ జి ల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధు లతో మాట్లాడుతూ స్వామి వివేకా నంద భారతీయ సంస్కృతిని ప్రపం చవ్యాప్తంగా చాటి చెప్పాడని, అ మెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలలో తన బోధనల ద్వారా భారతదేశ ఔ న్నత్యాన్ని చాటి చెప్పాడని అ న్నా రు. ఆయన ఇచ్చిన సందేశానికి ఆ కర్షితులైన యువత ఇప్పటికీ ఆయ న బోధనలను పాటిస్తున్నారని , జా తి నిర్మాణంలో ఆయన స్ఫూర్తిని ఆ దర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాల్సిన అవసరం ఉంద న్నారు.

అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడు తూ నేటి యువతకు స్వామి వివేకా నంద స్ఫూర్తిదాయక మని అన్నా రు. జిల్లా క్రీడలు, యువజన సర్వీ సుల శాఖ అధికారి మీర్ అక్బర్ అ లీ, సమాచార శాఖ సహాయ సం చాలకులు యు. వెంకటేశ్వర్లు, త హసీల్దార్ పరుశురాం, మాజీ జెడ్పి టిసి గుమ్మల మోహన్ రెడ్డి తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.



## నూతనంగా ఎన్నిక అయిన మండల

# సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం



**తిప్పర్తి జనవరి 12 (క్విక్ టుడే న్యూస్)**



మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మరియు తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తిప్పర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ముత్తినేని శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లాంల సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పాపకంటి సైదులు గర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో.తిప్పర్తి మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, తిప్పర్తి సీనియర్ నాయకులు నామిరెడ్డి వెంకటరామిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సుధీర్, తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం రజిత మరియు తిప్పర్తి ఉమ్మడి మండల నూతన సర్పంచ్ లు, తిప్పర్తి మండల అధికారులు, మాజీ సర్పంచ్లు , మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 13 జనవరి 2026
quicktodaynews.com


## భూభారతి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**దుండిగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ**



భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని దుండిగల్ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సోమవారం దుండిగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సాధారణ తనిఖీ నిర్వహించారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చేందుకు కృషి

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి.**

**తొర్రూరు మండల ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.**








**తొర్రూరు జనవరి 12(క్విక్ టుడే న్యూస్)**

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ను తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, ఆర్ఎంపి, పీఎంపీలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రథమ చికిత్సను అందిస్తూ ఎనలేని సేవ చేస్తున్న వారిలో ముందు వరుసలో గ్రామీణ వైద్యులు ఉంటారని అన్నారు. గ్రామీణ వైద్యులను గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అన్నారు. గ్రామీణ వైద్యులు నిబంధనలకు లోబడి ప్రథమ చికిత్సలు మాత్రమే చేసుకోవాలని... నిబంధనలు అతిక్రమించి హెవీ వైద్యాన్ని చేయకూడదని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనపురపు వెంకన్న, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గద్దం రాజమౌళి, ఆర్ఎంపి, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కార్యదర్శి మన్నెం వెంకన్న, కోశాధికారి గద్దల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, సలహాదారులు జంజీరాల శంకర్, బిక్షపతి, సభ్యులు విద్యాసాగర్, నిమ్మల శ్రీనివాస్, యనమాల రవి, మంగళపల్లి యాకయ్య, క్రాంతి కుమార్, విశ్వనాథం, నితీష్, గణేష్, సాగర్, దామోదర్, మురళి, రవీందర్, గద్దం రమేష్, యాకమల్లు, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిఫ్ మేధావుల సమైక్య ఆధ్వర్యంలో

# నూతన పాలకవర్గానికి చిరు సన్మానం

**పాలేరు జనవరి 12 క్విక్ టుడే న్యూస్**

పాలేరు :. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామం లో మేధావుల సమైక్య ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి రాములు కీలక సాధ్యం వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన గ్రామపాలకవర్గానికిసర్పంచ్ గూడూరు ఉపేందర్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లును చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు అనంతరం మాట్లాడిన డాక్టర్ కొత్తపల్లి రాములు స్వామి వివేకానంద యువతకు చూపించిన మార్గం ఏటీఎం సమాజానికి ఎంతో అవసరం అని పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరాల వాటాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మాత కదిరెడ్డి అలా పారిన పడకుండా స్థలం భవిష్యత్తుకు బంగారంలో తీర్చించుకోవాలని సూచించారు. క్రమశిక్షణ సేవా భావం దేశపత్తి కలిగిన యువత సమాజానికి నిజమైన సంపదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేధావులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానంద ఆశయాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు 12 మంది వార్డు మెంబర్స్ తో పాటు చీఫ్ సభ్యులు పోలిశెట్టి శ్రీనివాస్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు డాక్టర్ ఉప్పలయ్య ముఖ్య వెంకటేష్ కంట్ల



మధుసూదన్ నల్లగట్టు ఉపేందర్ గుండెబోయిన గంగరాజు మరియు గ్రామం ప్రజానికం యువత పాల్గొని ఈ కార్యక్రమానికి దిగ్విజయంగా నిర్వహించినారు

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.!

- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి
- నేడు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ
- ఎడిటర్ వెల్లెంకి జయపాల్ రెడ్డితో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి
- పాల్గొన్న రాష్ట్ర చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, జర్నలిస్టులు





**హైదరాబాద్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

జర్నలిజం విలువలను కాపాడుతూనే ప్రజా సమస్యలను వెలికితీయడంలో పాత్రికేయులు ముందుండాలని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు. సంచలన వార్తలతో అత్యంత ప్రజాదరణ పొందిన 'నేడు' దినపత్రిక ఎడిటర్ అండ్ పబ్లిషర్ వెల్లెంకి జయపాల్ రెడ్డి రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ మీడియా అకాడమీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులతో కలిసి 'నేడు' దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు 'నేడు' దినపత్రిక ఎడిటర్ వెల్లెంకి జయపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కే. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర నవ సమాజ నిర్మాణం కోసం పాత్రికేయులు పాటుపడాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు. జర్నలిస్టులకు అందాల్సిన వైద్య సేవలు, అక్రిడేషన్లు, ఇంటి స్థలాల కోసం మీడియా అకాడమీ కృషి చేస్తుందని వెల్లడించారు. పరిశోధనాత్మక కథనాలతో ఇప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ముందున్న నేడు దినపత్రిక యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులు సమస్యల పరిష్కారం పై ప్రత్యేక కథనాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేడు దినపత్రిక ఎడిటర్ వెల్లెంకి జయపాల్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, జర్నలిస్టులు శేరి కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరబమే ఆవిష్కరించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ**

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ (71) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని డిఆర్ఓ అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖల వారు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చీటకోడూరు మీదుగా బస్

## నడపాలి యాసారపు కరుణాకర్

జనగామ డిపో మేనేజర్ స్వాతికి

వినతి పత్రం అందజేసిన కరుణాకర్



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

గతంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన చీటకోడూర్ కల్వర్టు ను తాత్కాలికంగా మరమ్మత్తులు జరిపినరని ప్రజలకు తెలియజేస్తూ, ఈరోజు జనగామ డిపో మేనేజర్ స్వాతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ చీటకోడూర్ కల్వర్టు కూలిపోయినప్పుడు వడ్లకొండ మీదుగా నడుపుతున్న బస్సులను తిరిగి చీటకోడూర్,చౌడారం మీదుగా మరిగడికి నడపాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చీటకోడూర్ సర్పంచ్ కూకట్ల యాదగిరి,రావుల రాజేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

## అనాథలకు, నిరాశ్రయులకు

## నైట్ షెల్టర్ హూమ్ ఏర్పాటు చేయాలి

రూ.5 భోజనం ఏర్పాటు

చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతిపత్రం



**జనగామ, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ అమ్మ ఫౌండేషన్ గత తొమ్మిది సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములవుతూ మహా అన్నదానం రక్తదానం విద్యాదానం వస్త్ర దానం అవయవదానం బర్త్డే ట్రీ మొక్కలను పెంచి పోషిస్తూ ప్రజా సమస్యలు సమాజాభివృద్ధి లక్ష్యంగా అనేక సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై జనగామ అమ్మ క్యాంటీన్ ప్రతిరోజు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని అన్నారు. ముఖ్యంగా మాకు అనాథలకు నిరాశ్రయులకు నైట్ షెల్టర్ హూమ్ ఏర్పాటు చేయాలఅబశ్రీశ్రీని కోరారు. ఫుడ్ బ్యాంక్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేయడం వల్ల అందులో ఆహారాన్ని పెట్టడం వల్ల అవసరం ఉన్నవారు ఆహారాన్ని తీసుకొని ఆకలి తీర్చుకుంటారఅబశ్రీశ్రీని తెలిపారు. ఐదు రూపాయల భోజనం జనగామ రైల్వే స్టేషన్ బస్టాండ్ మాతా శిశు హాస్పిటల్ వద్ద నిర్వహించేలా ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలి అనాథలు మతిస్థిమితం లేని వారు చనిపోయినప్పుడు దాదాపు ఐదు రోజులు ఉంచేటట్లు ఫ్రీజర్ బాక్స్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఐడెంటి కాకుంటే వారిని ఖననం చేయాలఅబశ్రీశ్రీని కోరారు. జనగామ అమ్మ సోషల్ సర్వీస్ 349/2025 జనగామ అమ్మ సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి ప్రభుత్వ స్థలంలో నైట్ షెల్టర్ హూమ్ ఏర్పాటుచేసి కరెంటు ఫుడ్ బ్యాంక్ ఫ్రిడ్జ్ వాటర్ అందించి సమాజంలో మనలా జీవిస్తున్న మానవుడు ను గుర్తించి గౌరవించాలఅబశ్రీశ్రీని కోరారు. కార్యక్రమంలో కొయ్యడ రవి, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్, పండుగ నరేష్, లకన్ సింగ్, సల్ల మహేష్, ఎండి యాకూబ్, ఎండి అఫ్రోజు, పల్లె హరీష్, గోల్కొండ శ్రీను, రఘు, హరి కృష్ణ , తదితరులు పాల్గొన్నారు,

## కచ్చిత రిజల్ట్స్ ఇవ్వాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా..

తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ క్యాలెండరు ఆవిష్కరణ



**మేడిపల్లి, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

రోగికి వ్యాది నిర్ధారణ చేసేది ల్యాబ్ టెక్నీషియన్ లే కాబట్టి కచ్చిత రిజల్ట్స్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మినిస్టర్స్ కొటర్స్ లో తెలంగాణ డయాగ్నోస్టిక్ అసో సియేషన్ 2026 నూతన క్యాలెండరు ఆవిష్కరి ంచారు. రాష్ట్ర టీ డి ఎ అధ్యక్షులు మట్టిపల్లి రమేష్ అసోసియేషన్ నుండి చేస్తున్న కార్యక్రమాలు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల హనుమంతు, తిరుపతి, పృథ్వి నాయక్, సత్యం, క్రాంతి కుమార్, ఆంజనేయులు, శ్రీనివాసు, నర్సింలు, రమేష్, రాజలింగం,మరియు వివిధ జిల్లాల టి డి ఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే హైదరాబాద్ క్యాలెండర్

# ఆవిష్కరించిన మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి

**మేడిపల్లి, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ సీఐ గోవిందరెడ్డి సోమవారం నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలు వెలికి తీస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక సంపాదకులు మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ టి యు డబ్ల్యూ జే హెచ్ (143) అధ్యక్షులు గొడిశాల సోమయ్య గౌడ్, సంఘం సభ్యులు రాజపేట నవీన్ చారి , జిఎం కిషోర్, క్విక్ టుడే సంపాదకులు బుచ్చిరెడ్డి , ఉదయ్ , వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమార్కుల భరతం పడతాం.. కబ్జాలపై ఉక్కుపాదం

రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు అమలుపేదల, ప్రభుత్వ

భూముల పరిరక్షణకు చర్యలుప్రభుత్వంపై భారం లేకుండా

సమీకృత భవనాల నిర్మాణం ఐదేళ్ల పాటు నిర్వహణ కూడా భవన

నిర్మాణ దారులదే రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార,

పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి12 (క్విక్ టుడే న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ఢ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం లో ఎస్. ఎస్. ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సోమవారం నాడు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాలలో సమీకృత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి ? నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగిందని జూన్ నాటికి ఈ భవనాన్ని ప్రారంభించుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్స్ తోనే ఈ 12 సమీకృత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అంతేగాక సమీకృత భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు వాటిని నిర్వహించాలన్న నిబంధన కూడా పొందుపరిచామని తెలిపారు. ఇక్కడ కొత్తగా పెళ్లయి రిజిస్ట్రేషన్ కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా ? సేవా కేంద్రంగా చూస్తోందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేకూర్చాలనే ఆలోచన కాకుండా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వివిధ సంస్కరణలు తెచ్చామని మంత్రి తెలిపారు. పేదలకు గతంలో ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని, ఈవిషయంలో ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామని వెల్లడించారు. ప్రతిపక్షాలతో విమర్శించుకునే పరిస్థితి రాకుండా పేదల పక్షాన ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒక వేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు ఈ జాతరకు రావాలని మంత్రి పొంగులేటి కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐ జి రాజీవ్ గాంధీ హనుమంత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డిఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయం

**19 నుంచి 31 వరకూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు**

**పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అచ్చన్నాయుడు**

**అమరావతి, జనవరి 12 (క్విక్ టుడే న్యూస్):**

అపారమైన పశుసంపదకు రాష్ట్రం నిలయమని పశుసంవర్ధకశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టరు, కరపత్రాలను విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు, గో జాతులు, శ్రేష్టమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, ఆశిల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధక రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల కుటుంబాలు పశుపోషణపై ఆధాం ˇపడి ఉన్నాయన్నారు. ప్రస్తుతం 1.08 కోట్ల ఆవులు, గేదెలు, 2.31 కోట్ల గొర్రెలు, మేకలు, 10.78 కోట్ల కోళ్లు ఉన్నట్లు తెలిపారు. గతేడాది 13,257 గ్రామాల్లో నిర్వహించిన ఉచిత పశుఆరోగ్య శిబిరాల్లో 10.48 లక్షల పశువులకు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ టి దామోదరనాయుడు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిగోపాల్, అసిస్టెంట్ సర్జన్ మురళీమోహన్ తదితరులు పాల్గన్నారు.




## శోభితా ధూళిపాళ్ల... చీకటిలో !

శోభితా ధూళిపాళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'చీకటిలో'. అమెజాన్ ప్రైమ్ వేదికగా జనవరి 23 నుంచి స్ట్రీమ్మింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. న్యూస్ ఛానల్‌లో యాంకర్ జాబ్ మానేసి సొంతంగా ఛానల్ పెట్టి స్నేహితుల హత్యల వెనక ఉన్న కారణాన్ని కనిపెట్టే సంధ్య పాత్రలో శోభిత కనిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ట్యాగ్ చేసినందుకే హత్య చేశాడా.. అంటూ ఆసక్తికరమైన ప్రశ్నతో ముగించిన ఈ ట్రైలర్‌ను మీరూ చూసేయండి.

## తొలిరోజే మన శకర వరప్రసాద్ గారు... జోరు


పండగకు వస్తున్నారు.. అంటూ టాలీవుడ్‌లో పండగ తీసుకొచ్చారు మన శంకరవరప్రసాద్ గారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌టాక్‌తో అలరిస్తోంది. చాలా రోజుల తర్వాత వింటేజ్ చిరును చూశామంటూ అభిమానులు సంబర పడుతున్నారు. దీంతో ప్రీమియర్స్ పూర్తికాగానే మూవీ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. చిరంజీవితో పాటు అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పెద్ద పండగకు భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. దీంతో టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా చిరు ఈ సినిమాతో మరో ఘనత సాధించారు. ప్రీమియర్స్‌లోనే వన్ మిలియన్ డాలర్లరు వసూలు చేసిన చిరు రెండో చిత్రంగా ఇది నిలిచింది. మరోవైపు టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో 24 గంటల్లో 2లక్షల 86వేల టికెట్స్ అమ్ముడైనట్లు పేర్కొంది.




## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్


'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.






## 'పరాశక్తి'పై దుష్ప్రచారం

'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని విజయ్ అభిమానులపై నటుడు, నిర్మాత దేవ్ రామ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు బుక్ మై షోలో నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారని సినిమాను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదన్నారు. నెగెటివ్ రివ్యూలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన కొందరు విజయ్ ఫ్యాన్స్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు. థియేటర్‌ల వద్ద ఉద్దేశపూర్వకంగా 'పరాశక్తి'కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. మీ సినిమా (జననాయగన్)కు పోటీగా మేం విడుదల చేసినందుకే ఇలా చేస్తున్నారా?. ఈ కారణంగా మా సినిమాను దెబ్బతీసే హక్కు మీకు లేదు. మేం ముందుగా విడుదల తేదీని ప్రకటించాం. మేం మీ సినిమాను అడ్డుకోవడానికి ప్రయత్నించలేదు కదా.. మరెందుకు ఇలా చేస్తున్నారు. 'జననాయగన్'కు వచ్చినట్లే మాకు కూడా సెన్సార్ సమస్యలు వచ్చాయి. విడుదలకు 18 గంటల ముందు వరకు మేం కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. సీబీఎఫ్‌సీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లాం. నెగెటివ్ రివ్యూలు, పాత వీడియోలు ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేయాలని చూడడం, థియేటర్‌లో రాజకీయ నినాదాలు చేయడం. బుక్ మై షోలో రేటింగ్ తగ్గించడం.. ఇలాంటి పనులు చేసే వారికి పోటీ అని చెప్పే హక్కు లేదు. గతేడాది విడుదలైన ఓ పెద్ద సినిమాకు కూడా ఇలానే చేశారు. ఇది ఇండస్ట్రీకి మంచిది కాదు. పరాశక్తి చాలా గొప్ప సినిమా' అని తన ఎక్స్ పోస్ట్‌లో దేవ్ రామ్‌నాథ్ రాసుకొచ్చారు.



## నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు

విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురి చేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com